# 10

# ఒక జీవితాన్ని ఆశీర్వదించిన వ్యక్తి

## (2 రాజులు 5:1-19)

క్రొత్త నిబంధనలో ఎలీషా పేరు ఒకసారి మాత్రమే ప్రస్తావించబడింది. యేసు నజరేతులోని సమాజ మందిరములో బోధించేటప్పుడు, ఆయన యిలా చెప్పినాడు, "మరియు ప్రవక్తయైన ఎలీషా కాలమందు ఇశ్రాయేలులో అనేక కుష్ఠరోగులుండినను, సిరియ దేశస్థుడైన నయమాను తప్ప మరి ఎవడును శుద్ధినొందలేదని నేను మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (లూకా 4:27). దేవుడు కేవలం యూదుల పైనేకాదు అన్యజనులపై కూడ ఆసక్తి కనబర్చుచున్నాడన్న సంగతి యూదులు తెల్సుకోవాలని యేసు కోరుకున్నాడు. యిలా ఆయన చెప్పడం శ్రోతలకు ఆగ్రహం కలిగించింది (28 వచనం). నయమాను కుష్ఠరోగము నుండి బాగవ్వడం అనే కథ వారికి క్రొత్తదేమి కాదు. కానీ, వాళ్ళకిష్టమైన పాత నిబంధన ప్రతుల్లో లేదు. నయమాను ఒక విదేశీయుడు, దేవుని ప్రజలకు బద్ధ శత్రువు. వాళ్ళకు తెలిసినంతవరకు అతడు ఒక కుష్ఠరోగిగానే చచ్చాడని అనుకుంటారు సుమీ!

ఒకవేళ ఇశ్రాయేలీయులు ఈ కథను అనగా నయమాను కథను బహుశా యిష్టపడకపోవచ్చు. కానీ, ప్రపంచంలో ప్రతి బోధకుడు ఈ రోజున ఈ అంశాన్నే బోధిస్తున్నారు. ఒకవేళ, ఎలీషా గురించిన ఒక ప్రత్యేక సందేశం ఏ ప్రసంగీకునికి అయినా ఉన్నట్టయితే అది నయమాను గురించిన ప్రసంగమై ఉంటుంది. నయమానుకు నేటి పాపులకు గల సమాంతరాలను ప్రసంగీకులు గుర్తిస్తారు. ఈ కథలో ఎంతో లోతైన ప్రభావంతమైనటువంటి ప్రసంగాలు దీనినుండి వెలుపడ్డప్పటికి, బైబిల్ వాంగ్మూలం ప్రకారం ఈ ఒక్క పాఠమే చర్చనీయాంశానికి సరిపోదు. అందువల్ల ఈ నయమాను కథకు యింకా యితర కథలను జోడించి అనుసరణీయంగా సందేశాన్ని అందించడానికి వీలుపడుతుంది. యిది ఎలీషా సేవకుడైన గేహజీ పనులను, వాటివలన కలిగిన తరువాత పరిణామాలపై దృష్టినిలుపుతుంది.

మనము ఈ సంఘటనను చదువుచున్నప్పుడు, దీని ముఖ్యమైన ఉద్దేశాన్ని అర్థం చేసికొని ఉండడం ఎంతైనా సహాయకరంగా ఉంటుంది. కేవలం, ఎలీషా అద్భుతాలు గురించిన చరిత్ర పుటలను నింపడము ఈ కథ ఉద్దేశం కాదు. లేదా, కుష్ఠరోగమును దైవిక విధానములో బాగుచేయడం ఎలా? అని చెప్పటానికి యిది బైబిల్లో వ్రాయబడలేదు. ఒక యూదేతరుడు తన విగ్రహారాధన జీవితాన్ని విడిచి పెట్టి జీవముగల దేవునివైపు తిరగటాన్ని గురించి వివరించబడింది.

### నయమాను పరిస్థితి (5:1-7)

**ఒక రోగి**

2 రాజులు 5వ అధ్యాయం యితన్ని గురించి మనకి పరిచయం చేస్తుంది: "సిరియా

రాజు సైన్యాధిపతియైన నయమాను అను నొకడుండెను, అతనిచేత యెహోవాయే సిరియా దేశమునకు జయము కలుగజేసియుండెను గనుక అతడు తన యజమానుని దృష్టికి ఘనుడై దయపొందినవాడాయెను. అతడు మహా పరాక్రమశాలియై యుండెను గాని ...” (1ఎ వచనం).

మొదటి వచనం ఈ నయమాను ఆరాము దేశానికి చెందిన పౌరుడు (ఒక ఆరామీయుడు) అని తెల్పబడింది. కానీ, యేసు అతడ్ని “*సిరియ దేశస్థుడైన* నయమాను” అని పిలిచాడు (లూకా 4:27ఎ వచనం; నొక్కి చెప్పింది నాది). పాత నిబంధనలో “ఆరాము” అనునది పాలస్తీనాకు ఈశాన్య ప్రాంతంగా ఉన్న భూభాగమని చెప్పబడింది. దమస్కు అనేది దీని రాజధాని (2 రాజులు 8:7ఎ వచనం చూడు). క్రొత్త నిబంధన కాలానికి ఈ ప్రాంతము “సిరియా”గా పేరు గాంచినది (మత్తయి 4:24; లూకా 2:2; అపొస్తలుల కార్యములు 15:41; ఇశ్రాయేలు మరియు పరిసర ప్రాంతాలు గురించి మేప్‌లో చూడుము. “ఎలీషా నాటి దేశాల పరిస్థితులు సంబంధించిన వివరణ పటములు” ఈ పాఠాల్లో ఎక్కడైనా కనిపిస్తాయి). అందువల్ల పాత నిబంధనలో “ఆరాము”కు బదులు “సిరియా” అని తర్జుమా చేయబడింది (2 రాజులు 5:1; KJV చూడు).

ఆరాము దేశము మనము ఎలీషా గురించి చదువుకున్న గడిచిన పాఠాల్లో ఇశ్రాయేలీయుల రాజైన అహాబు ఆరాము రాజైన బెన్హదదుతో చేసిన అనేక యుద్ధాల గురించి నేర్చుకున్నాము (1 రాజులు 20:1–45; 22:1–44). ఆ యుద్ధాల్లో ఒక సందర్భంలో అహాబు రాజు మరణించాడు, ఒకడు అనుకోకుండ తన బాణము ఎక్కుపెట్టి కొట్టినందున అది అహాబునకు తగలని చోట తగిలి అతన్ని చావుకు గురిచేసింది (1 రాజులు 22:34, 35). ఏది ఏమైనప్పటికి, ఎలీషా జీవితం ద్వారా ఆరాము దేశమును గూర్చి మనం వినగల్గుతున్నాము. తరువాత పాఠాల్లో ఆరాముకు వ్యతిరేకమైన పరిస్థితుల గూర్చి విస్తృతంగ చర్చించబడింది (2 రాజులు 6:8, 24; 8:7, 28 చూడు). ఎలీషా జీవితానంతరం కూడ ఈ యుద్ధాలు (పోరాటాలు) జరుగుచునే ఉన్నాయి (2 రాజులు 13:17–20ఎ చూడు).

నయమాను ఆరాము దేశము యొక్క “సర్వసైన్యాధిపతి.” NIV ప్రకారం యితడు “సర్వసేన నాయకుడు” అని ప్రచురించింది. గతములో, బెన్హదదు సైన్యాలను నడిపించాడు (1 రాజులు 20:1, 26); కానీ ప్రస్తుతము తన సేనల న్యాయకత్వాన్ని “యుద్ధ వీరుడైన” నయమానుకి అప్పగించాడు. నయమాను “గొప్ప వ్యక్తి” అని మరియు “గౌరవ ప్రతిష్టలుగల” వ్యక్తి అని రాజు గ్రహించాడు.

కొందరు ఒక విషయంలో ఆశ్చర్యపడుతున్నారు. అదేమంటే, “ఈ విగ్రహారాధికుడైన సేనా నాయకుడైన నయమాను ద్వారా దేవుడు ఆరాము రాజ్యానికి విజయాన్ని ఎందుకు కొనితెచ్చాడో” అన్న విషయం ఆశ్చర్యకరంగా ఉంది, దీన్నిబట్టి చూస్తే రాజ్యాల పరిస్థితులలో వ్యవహారాల్లో దేవుడు అవిశ్వాసులను కూడ వాడుకుంటాడా? అన్న విషయాన్ని గ్రహించ గలుగుతున్నాము (యెషయా 44:28; యెహెజ్కేలు 30:24, 25; దానియేలు 4:25). ఉదాహరణకు, తన ప్రజలు తనను, విడిచిపెట్టినప్పుడు దేవుడు అన్య దేశాలను, వారిపైకి లేపి వారిని శిక్షిస్తాడు (2 రాజులు 13:3). 2 రాజులు 5:1లో ఉన్న “విజయం” ఆరాము రాజైన అహాబు యొక్క విజయం గురించి చెప్పుచున్నది. యూదుల ఆచార ప్రకారం కొందరేమి ఊహిస్తున్నారంటే నయమాను గొప్ప విలుకాడని అతని బాణమే అహాబును చంపిందని.[2]

నయమానుకు మంచిమంచి బిరుదులు ఉన్నాయి: అతడు ఒక సైన్యాధిపతి ఆరామియ సైన్యాలకు అతడు గొప్ప నాయకుడు, ఎంతో గొప్ప గౌరవ మర్యాదలుగల గొప్ప వ్యక్తి అని పొగడబడుచున్నవాడు, గొప్ప యుద్ధ నైపుణ్యంగలవాడు. చివరిగా అతన్ని ఎంతో అగౌరవపరచేమాట "అతను కుష్ఠ రోగి!" (1బి వచనం).

బైబిల్లో "కుష్ఠు వ్యాధి" అంటే అది పెద్ద రోగమని ఆ రోగముతో పాటు అనేక రకాల రోగాలతో ఒక వ్యక్తి బాధపడుతుంటాడు. ఈ రోజులవలె కుష్ఠ వ్యాధిని గూర్చి మనం వేరువేరు అర్థాలు వచ్చేటట్లు మాట్లాడుతుంటాము, యిది ఈ రోజుల్లో మనం అనుకునే కుష్ఠు వ్యాధి కాదు (Hansen's disease). యిది ఆసరాగా తీసికొని కొంత మంది రచయితలు, నయమాను ఏదో చర్మ వ్యాధితో బాధపడుచున్నాడని తేలికగా వ్యాఖ్యానిస్తారు.[3] మన పాఠ్యభాగములో నయమాను (సైన్యాధిపతి) ఏదో చిన్న రోగముతో బాధపడుతున్నాడని మాత్రం చెప్పడం లేదు. నయమాను తన రోగమును పోగొట్టుకోడానికి అనేక ప్రయత్నాలు చేసాడు. యింకను చేయాలని కోరుతున్నాడు. ఇశ్రాయేలు రాజు యొక్క మాటలు చూస్తే నయమాను ఈ రోగము వలన చావు బ్రతుకుల్లో కొట్టుమిట్టాడుతున్నాడని దాని అర్థము (7 వచనం).

ఒకవేళ యితని రోగము వేరేవారికి సోకితే "*హిమమువంటి కుష్ఠతో* బాధపడతాడు" (27 వచనం; నొక్కిచెప్పింది నాది). పురాతన మరియు ఆధునిక రచయితలు "తెలుపు రకమైన" కుష్ఠును సూచించారు: "మహా భయంకరమైన వ్యాధి,"[4] "ప్రాణాంతకమైనది.' '[5] "తెలుపు రకమైన కుష్ఠును" "రోగస్తుడు మరణాంతక మైన, అనారోగముతో కూడిన రంగును కలిగియున్నందున ఆధునిక వైద్యశాస్త్రం యిది భయంకరమైన కుష్ఠవ్యాధి అని వివరిస్తుంది."[6] మోషే అక్క మిరియముకు "హిమము" వంటి తెల్లని, "కుష్ఠు వ్యాధి" సోకింది (సంఖ్యాకాండము 12:10). ఆమె సహోదరుడు అహరోను ఆమెను చూచి "చచ్చిపోయి పడి ఉన్నదని" అన్నాడు (12 వచనం). ప్రస్తుతం నయమాను కూడ, అదే స్థితిలో పడి ఉన్నాడు, అతడు నయముకాని రోగముతో బాధపడుచున్నాడు – "ఈ రోగము రోజు రోజుకు మనిషిని కృంగతీసి మరణానికి ఈడ్చుగల శక్తి గలది."[7]

నయమాను ఆరాము దేశములో తనకున్న సమస్తాన్ని ఈ రోగము పోగొట్టుకోటానికి దారపోసి ఉంటాడు. కానీ ఫలితం శూన్యం. ఆరాము రాజ్య వైద్యులు ఏమి చేయలేక విఫలులయ్యారు. అన్య "దేవుళ్ళు" నిర్వీరులయ్యారు. అతను ఎంతో కృంగి పోయిన వ్యక్తి.

**దయగల బాలిక**

ఊహించని దిక్కునుండి అతనికి సహాయం వచ్చింది. దీనిగూర్చి 2 రాజులు 5:2 వచనములో చదువుతాము, "సిరియనులు గుంపు గుంపులుగా బయలుదేరి ఇశ్రాయేలు దేశముమీదికి పోయియుండిరి. వారచ్చటనుండి యొక చిన్నదాని చెరగొని తేగా, అది నయమాను భార్యకు పరిచారము చేయుచుండెను." ఆరాము దేశమునకు ఇశ్రాయేలీయుల దేశము మధ్య నిరంతరం పోరాటం జరుగుతునే ఉన్నాయి (2 రాజులు 6:8, 9).[8] సరిహద్దుల్లో సైనికులు ఇశ్రాయేలు మీద తరచుగా దండెత్తుతున్నారు (6:23 చూడు). ఈ పోరాట సమయంలో, వారొక బాలికను బానిసగా పట్టుకొని పోయారు, ఆమె నయమాను గృహములో పనికత్తెగా చేరింది.

కొన్ని క్షణాలు మీరు ఈ పనికత్తె స్థానములో నిలిచియుండాలని కోరుతున్నాను.

మీరు మీ తల్లిదండ్రుల ప్రేమ హస్తాలనుండి బహుశ, ఒక అన్య దేశానికి కొనిపోబడి నారనుకోండి, మీ చిన్ననాటి ఆటపాటలన్నిటికి దూరంగా తీసికొనిపోబడి, ఒక బానిసగా బ్రతుకుతున్నారనుకోండి, ఎప్పుడు ఆనందోత్సాహాలతో వెలసిల్లుతున్న మీ గృహము వదిలిపెట్టి దుఃఖములో మునిగి ఉన్న మరో గృహానికి కొనిపోబడినారనుకోండి, మీరు దైవ భయంగల కుటుంబములో ఒక సభ్యునిగా ఉండటానికి బదులు నీవు అబద్ధ దేవుళ్ళను ఆరాధించే మూకలో చేరి ఉన్నావేమో గమనించుకో. యిక్కడ ఆ బాలిక దుఃఖములో ద్వేషముతో నిండి ఉండటానికి బదులు ఆమె ఆనందంగా ఉంది. కొంతమంది ఒక దురదృష్టకరమైన బాలికగా ఈ దినాల్లో (మనం అనుకున్నట్లు) తక్కువ చూపు చూస్తారు, పెదవి విరుస్తారు. ఆమె తన విశ్వాసాన్ని కాపాడుకుంటూ వచ్చింది. తనను ఈ బానిసత్వంలోకి ఈడ్వడానికి ప్రధాన కారకుడు, ఈ దురదృష్టకర పరిస్థితుల్లో తాను మగ్గిపోవడం వెనుక ముఖ్యుడైన వ్యక్తి భయంకరమైన కుష్ఠ వ్యాధితో చావుబతుకుల్లోవుంటే తనెంతో ఆనందించడానికి బదులు ఆమె అతనిపట్ల జాలిపడింది. తాను తన దీన పరిస్థితులు లెక్క చేయలేదు, బాధపడలేదు గాని తన యజమానుడు రోగంతో విలవిలలాడుతుంటే అతనిపట్ల కనికరం చూపింది.

ఒక రోజు నయమాను గారి భార్యకు తాను యింటిపనుల్లో సహాయం చేస్తున్నప్పుడు, ఒకవేళ ఆమెకు తలచిక్కు తీస్తుందో పేలు చూస్తుందో ఆ సమయంలో ఎంతో చొరవ చేసుకుని యిలా అన్నది: "–షోమ్రోనులోనున్న ప్రవక్తదగ్గర నా యేలినవాడుండవలెనని నేనెంతో కోరుచున్నాను; అతడు నా యేలినవానికి కలిగిన కుష్ఠరోగమును బాగుచేయునని తన యజమానురాలితో అనెను" (3 వచనం). ఈమెకు ఎలీషా ప్రవక్త గుర్తించి బాగుగా తెలుసు, ఎంతో పురాతన కాలంనాటి రోగాన్నైయినా మరణకరమైన రోగాన్నైయినా బాగుచేయగల సమర్థుడని ఆమెకు విశ్వాసముంది. ఎలీషా చేసిన మహత్కార్యములను గుర్తించిన కథలు బహుశ ఆమె తలిదండ్రులు చెప్తూవుండి యుంటారు. ఆమె తన దేశం కాని దేశంలోవుంది కాని తన పౌరసత్వాన్ని తనెవరో అన్నదాన్ని మరువలేదు. ఆమె దేవుడు ఏర్పరచుకున్న జనాం–గంలో ఒకటి అన్న సంగతి, దేవుడు గొప్ప ప్రవక్తను ఆ ప్రజలకు అనుగ్రహించాడు. తనను చెరపట్టినవారికి ఆ బాలిక తన విశ్వాసాన్ని పంచుకోవడం, సాక్షమివ్వడం చూస్తుంటే నాకెంతో అచ్చెరువు కలుగుతుంది. ఆ యజమానురాలి గురించిన వివరాలుగాని ఆమెపేరుగాని మనకు తెలియదు. కాని ఆమె పాత నిబంధనలో ఒక ప్రాముఖ్యమైన వ్యక్తి.

ఆ బాలిక తనకు చూచాయిగా తెలియజేసిన కొద్ది వివరాలకు యింత సూచన లభించడం చూచి ఎంతో ఆశ్చర్యపడింది. నయమాను భార్య ఈ పాప చెప్పిన మాటలను అతనితో చెప్పిందో లేదో ఆ సైనికుడు (నయమాను) వెంటనే రాజుగారివద్దకు వెళ్ళి ఆ పాప చెప్పిన మాటలను తెలియజేశాడు (4 వచనం). ఆ మాటలు విన్న రాజు ఒక్క క్షణం కూడ ఆలస్యంచేయకుండ, వెనుకంజవేయకుండ ఈ నయమానును ఆ అద్భుతాల ప్రవక్త దగ్గరకు పంపే ఏర్పాట్లన్ని చేశాడు (5ఎ వచనం). ఒక చిన్న బానిస బాలిక సలహాలను నయమాను పరిగణలోకి తీసుకున్నాడంటే అతడు ఎంత అక్కరలోవున్నాడో మనకర్థం అవుతుంది. ఆ రాజు సైతం నయమానును ఈ విషయంలో ప్రోత్సహించడం చూస్తుంటే తన సేనా నాయకుని పట్ల రాజుకు ఎంత బరువు బాధ్యతలు ఉన్నాయో దోహదమవుతుంది.

రాజనీతి నియమావళులు అనుసరించేవాడు కాబట్టి రాజు "అంతా అధికార విధానంలో వ్యవహారాలు జరిగించాలని" నిర్ణయించాడు. అతడు బహుశ ఏమనుకొనియుండవచ్చునంటే

ఎలీషా ఇశ్రాయేలు రాజుయొక్క ఆస్థాన వైద్యుడైయుండవచ్చు కాబట్టి ఆ రాజు/అధికారానికి కట్టుబడియుండవచ్చు అనుకున్నాడు. అందుచేత ఇశ్రాయేలు రాజ్య చక్రవర్తికి ఒక ఉత్తరాన్ని (లేఖను) వ్రాసి నయమానుతో పంపించాడు (5ఎ వచనం).

"డబ్బు ఏమైనా చేయగలదు" అన్న ఈలోక పోకడ విధానం మనసులో ఊహించుకుని, నయమాను, ప్రవక్త కావించిన సేవలకు తాను చెల్లించవలసి ఉంటుందని తలచాడు. అందుకుగాను ధనాన్ని సేకరించాడు: "ఇరువది మణుగుల వెండియు లక్ష యిరువది వేల రూపాయిల బంగారును పది దుస్తుల బట్టలు" (5సి వచనం). దీన్నంతటిని విలువకడితే పదితలాంతుల వెండి 750 పౌనులు (340 కిలో గ్రాములు) మరియు ఆరువేల షెకెలుల బంగారమనగా 150 పౌనుల (70 కిలో గ్రాముల) బరువు గల బంగారము.[9] డబ్బుల్లో విలువకట్టాలంటే 20,000 డాలర్ల వెండి, 60,000 డాల్లరు బంగారము.[10] యిక పది జతల దుస్తులు కూడ ఎంతో విలువగలవైయుంటాయి, అవి కూడ వేడుకల సమయంలో రాజ్యంలోని ప్రత్యేక సంబరాల్లో ధరించుకునే విలువైన దుస్తులు.

**భయకంపితుడైన రాజు**

అంతా సంసిద్ధంగానే నయమాను వెడలెను (5బి వచనం). అతడు తన సపరివారంతో ఈశాన్యదిశగా దాదాపు వందమైళ్ళకు పైగా ప్రయాణం చేసి సమరయ పట్టణాన్ని చేరుకున్నాడు. యిది ఇశ్రాయేలు రాజధాని, "నా సేవకుడైన నయమానునకు కలిగిన కుష్ఠరోగమును నీవు బాగుచేయవలెనని యీ పత్రికను అతనిచేత నీకు పంపించి యున్నాను" (6ఎ వచనం). ఇశ్రాయేలీయులకు, ఆరామీయులకు నిరంతర పోరాటం పోరాటాలు జరుగుచున్నవిగదా అలాంటప్పుడు నయమాను అతని పరివారాన్ని వారెందుకు పట్టించుకోలేదు. ఆ దేశంలో ప్రవేశిస్తున్నప్పుడు వారినెందుకు బంధించలేదు? యిది బహుశ పోరాటాల మధ్యగల విరామం సమయంలో జరిగియుంటుంది (6:23బి చూడు). బహుశ నయమాను ఇశ్రాయేలునకువచ్చి రాజుతో మాట్లాడడానికి అనుమతికోసం మనవి చేసియుండవచ్చు.[11] ఏదేమైనప్పటికి రాజుతో మాట్లాడడానికి రాజు దర్బారుకు చేరుకోడానికి అతనికి అవకాశం కలిగింది.

నయమాను అతని సపరివారముతో కూడ బారుల తీరిన సేవకులు, రథాలు, గుఱ్ఱాలు, గాడిదలు వాటిపైయున్న బరువులతోకూడిన విలువైన సొమ్ముతో సమరయ పట్టణంలోనికి ప్రవేశించడాన్ని ఊహించుకోండి (5:5బి, 9ఎ). ఈ చిత్రం పెద్ద ఊరేగింపులాగ, సైనికుల కవాతం మాదిరిగా ఉండి యుండవచ్చు! ఈ హంగామా అంతటికి ప్రధానుడు "హిమమువంటి తెల్లని కుష్ఠవ్యాధిగ్రస్తుడైన" వాణ్ని ఆ పురజనులు కళ్ళారా వీక్షించి అచ్చెరువుతో ముక్కుమీద వ్రేలేసుకుని ఉంటారు. మోషే ధర్మశాస్త్రం కుష్ఠువ్యాధిగల వాళ్ళు జనులకు దూరంగా జీవించాలని శాసిస్తుంది (లేవీయకాండము 13:45, 46), మరి చూడబోతే ఈ కుష్ఠువ్యాధివాడు పురవీధులగుండా దూసుకొని వెళుతున్నాడేంటి!

నయమాను రాజ దర్బారులో చేరగానే తాను తెచ్చిన ధనరాసులనుసేవకులచే ప్రదర్శన కావించాడు. అటు తరువాత తన ఉత్తరం రాజువద్దకు కొనిపోబడేంతవరకు వేసిచూసాడు.

యిక తర్వాత దృశ్యం రాజుగారి సింహాసన దర్బారుకు మారింది. ఏదో బెన్హదదునుండి తన వద్దకెవరో రాజ సందేశంతో అధికారపూర్వకంగా వస్తున్నారని వార్త విన్నప్పట్నించి ఎంతో ఉత్కంఠతో వేచియున్నాడనడంలో ఎలాంటి సందేహం లేదు (1 రాజులు 20:2,

3తో పోల్చి చూడు) – అదికూడ ఇశ్రాయేలు సైన్యాలను ఒకటికంటె ఎక్కువసార్లు ఓడించిన మహానుభావుని యాజమాన్యంతో ఆ పని జరిగింది. ద్వేషింపబడిన ఆరామీయులకు ఏమి కావాలి? ఆరాము రాజముద్రతో ఉన్న ఒక లేఖను ఆస్థాన అధికారి రాజుకు అందించాడు. ఆ లేఖను చదవడం ప్రారంభించినప్పటినుండి రాజు చేతులు గడగడ వణకడం లేదంటారా? బహుశ నోటికొచ్చిన బూతులన్ని తిట్టింతర్వాత ఆ లేఖ చదవడం ఆరంభించియుంచవచ్చు "నా సేవకుడైన నయమానునకు కలిగిన కుష్ఠరోగమును నీవు బాగుచేయవలెనని యీ పత్రికను అతనిచేత నీకు పంపించియున్నాను" (2 రాజులు 5:6బి).

"ఇశ్రాయేలు రాజు ఈ పత్రికను చదివి వస్త్రములు చింపుకొని" (7ఎ వచనం; 2 సమూయేలు 13:19; 2 దినవృత్తాంతములు 34:27; ఎజ్రా 9:3; యిర్మీయా 36:24తో పోల్చి చూడు). ఆ చక్రవర్తి కంగారుపడ్డాడు! ఈ ఇశ్రాయేలు రాజు ఎవరో మనకి తెలియదు, అతడు బహుశా యోరాము సమయములో కలుసుకున్న ఒక వ్యక్తి అయి ఉంటాడు. అతడు తొందర పాటుతో ఒక మాట జారాడు, "చంపుటకు బ్రతికించుటకు నేను దేవుడనా? ఒకనికి కలిగిన కుష్ఠరోగమును మాన్పుమని నాయొద్దకు (రాజైన బెన్హదదును) ఇతడు పంపుట యేమి?" (2 రాజులు 5:7బి). అతను మనస్సులో, ఒక నిర్ణయానికి వచ్చి ఉంటాడు: "నాతో కలహమునకు కారణము అతడు ఎట్లు వెదకుచున్నాడో మీరు ఆలోచించుడనెను" (7సి; 1 రాజులు 20:7తో పోల్చి చూడు). యిక్కడ ఒక ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, నయమాను యొక్క కుష్ఠ రోగము గురించిన విషయంలో ఒక యూదుల బాలిక ఎలీషా గురించి ఆలోచించింది. కానీ యూదా రాజు మాత్రం ఆలోచించలేదు.

## నయమాను శుద్ధుడగుట (5:8–14 వచనాలు)

ఒక రాజే కనుక అధైర్యపడే పరిస్థితులు దారితీసాయంటే అతని ఏలుబడిలోవున్న ప్రజలంతా అధైర్యానికి గురికావలసినదే. ఆ ప్రసిద్ధికెక్కిన సందర్శకుడు పట్టణంలో ప్రవేశించాడన్న వార్త పట్టణమంతా వ్యాపించింది. ఆ రాజాగారి దురుసు మాటలు ఈనోట ఆనోట పొక్కి చివరకు ప్రవక్త చెవుల్లో పడ్డాయి, "ఇశ్రాయేలు రాజు తన వస్త్రమును చింపుకొనిన సంగతి దైవజనుడైన ఎలీషాకు వినబడినప్పుడు అతడు – నీ వస్త్రములు నీవెందుకు చింపుకొంటివి? ... అని రాజునకు వర్తమానము చేసెను" (2 రాజులు 5:8ఎ). ఆరామునుండి ఏలాంటి ముప్పు వాటిల్లడంలేదని, వారు దండెత్తి రావడం లేదు భయపడవద్దు, ఆపోహపడవద్దు అంటూ రాజుకతడు అభయమిచ్చాడు. యింకా ఎలీషా యిలా అన్నాడు, "... ఇశ్రాయేలులో ప్రవక్త యొకడున్నాడని అతనికి తెలియబడునట్లు అతని నా యొద్దకు రానిమ్ము అని రాజునకు వర్తమానము చేసెను" (8బి). అంటే దాని ఆంతర్యమేమంటే "నీవు *కూడ* చివరకు తెలుసుకుంటావు ఇశ్రాయేలులో ఒక ప్రవక్తవున్నాడని!"

ఈ లేఖ పట్ల రాజుచూపిన నిరసన గురించి నయమాను వినినట్టయితే అతనెంతో నిరుత్సాహపడి యుండేవాడు. ఏదియెలావున్నా, ప్రవక్త గృహాన్ని కనుక్కోడానికి ఎలా వెళ్ళాలో అతనికి తెల్పబడినప్పుడు అతడెంతో ఉజ్జీవితుడైనాడు. అతని భార్య దగ్గర పనిపిల్ల సమరయలో ఒక *ప్రవక్త ఉన్నాడు* అతడు తనను బాగుచేయగలడు అని చెప్పిన ప్రవక్త యితడే. నయమాను అతని బలగం అంతా రాజభవన ప్రాంగణంనుండి వెడలిపోగానే రాజు ఎంతో ఊరటలో నిట్టూర్చాడు.

తర్వాత నయమాను అతని పరివారంతో బయలుదేరి ఆ పుర వీధులగుండా వెళ్తుంటే ఆ పురనివాసులు వస్తూపోతూ కళ్ళప్పగించి చూస్తూనేవున్నట్టు నా మనసులో చిత్రించుకుంటున్నాను. చివరకు వారిని ఆ గుంపు అంతా ఎలీషాగారి నిరాడంబర నివాసం ముందు అగింది. "నయమాను గుఱ్ఱములతోను రథముతోను వచ్చి ఎలీషా యింటి ద్వారము ముందర నిలిచియుండగా" (9 వచనం). బహుశ సైనికుడు తన సపరివారం ఆయా బహుమతిని క్షేపాలను బైటకు తీసి సిద్ధంగా ఉంచవలసిందిగా ఖచ్చితమైన హెచ్చరిక చేసియుండవచ్చు. ఎందుచేతనంటే ప్రవక్త తన నివాసంలోనుండి బైటకు వచ్చిన వెంటనే అతని పాదాల ముందుపెట్టి పాదాభివందనం చేయాలి కాబట్టి.

## దైవిక స్వస్థత

ఏదిఏమైనా, ఎలీషా మాత్రం వారికి దర్శనమివ్వలేదు. దానికి బదులు ఒక వార్తాహరుని పంపించాడు, బహుశ అతడు గేహజీ అయియుంటాడు (20 వచనం చూడు). ఒక సందేశంతో పంపివుంటాడు (10 వచనం). ఎలీషా బొత్తిగా మర్యాదలేని ప్రవక్త అని విమర్శిస్తారు కొందరు రచయితలు. కాని యిక జరుగబోవు సంఘటనలు ఒకదాని తర్వాత ఒకటి చూడండి. వాటి వెనుకవున్న ఉద్దేశం గమనించండి. దేవునికి నయమాను జీవంపట్ల ఉన్నంత శ్రద్ధ అతని దేహంపట్ల లేదు. తనను నయమాను నిజ దేవునిగా అంగీకరించడానికి అతనికి సిద్ధపాటు హృదయం కావాలి – అందువల్ల ఈ సేనా నాయకునికి ప్రథమంగా కావలసింది తగ్గింపు (లూకా 14:11). అతని దేహం అచ్చంగా ఒక పసివాని దేహంగా మారడంకంటె ముందుగా (2 రాజులు 5:14) అతని హృదయం ఒక అమాయక పసివాని హృదయంగా మారాలి (మత్తయి 18:3, 4).

గేహజీ తీసుకొని వచ్చిన సందేశం యిలావుంది: "నీవు యొర్దానునదికి పోయి యేడు మారులు స్నానము చేయుము, నీ ఒళ్లు మరల బాగై నీవు శుద్ధుడవగుదువని ఆతనితో చెప్పెను" (2 రాజులు 5:10బి). "యిక్కడ 'కడగబడుట' అంటే మునుగుట" అనివుంది.[12] 14 వచనం, "అతడు మునిగాడు" అని చెబుతుంది. అదే CJB ప్రచురణ "అతడు తనకైతాను మునిగాడు" అని ఉంది. ఒకవేళ నయమాను ఇరవైకంటె ఎక్కువమైళ్ళు ప్రయాణంచేసి యొర్దానునది చేరి ఏడుమార్లు మునిగినట్టయితే "నీ దేహంలో స్వస్థత చేకూరు*తుంది*, నీవు శుద్ధుడవౌదువు" అని దేవుడతనికి అభయం యిచ్చివుండవచ్చునేమో (నొక్కి చెప్పింది నాది).

*ఏడుసార్లు* మునగడం ఎందుకు? "ఏడు" అనే సంఖ్య లేఖనాల్లో తరచుగా వాబడింది (ఆదికాండము 2:2; యెహోషువ 6:4). అది పరిపూర్ణతకు, సంపూర్ణతకు ప్రతీకగా నిలుస్తుంది. ఇన్నిసార్లు మునగవలసిందిగా ఆజ్ఞాపించడం ఎందుకంటే విశ్వాస పరిమాణం పెరగడానికే, మునుగు మునుగుకు ఏం జరగలేదు అన్నట్లంటే యింకా యింకా మునిగే అవకాశం ఉంది కాబట్టి.

## ఆరంభ ప్రతిచర్య

అతనికివ్వబడిన సూచనలకు నయమాను ఎలా స్పందించాడు? అతడు "కోపము తెచ్చుకొన్నాడు" (11ఎ వచనం)! ప్రవక్త యొక్క ప్రవర్తన అతన్నెంతో కించపరచింది. ఒక

నాయకునిగా అతనెంతో ప్రాముఖ్యమైన వ్యక్తి. యిలాంటి అమర్యాదలకతడు అలవాటుపడలేదు సుమా! దానికతడు ఆ ప్రవక్త యిచ్చిన సూచనలకు అతనికి మరీ తలవంపులైనాయి. అతనిలా అన్నాడు,

> "అందుకు నయమాను కోపము తెచ్చుకొని తిరిగి పోయి యిట్లనెను – అతడు నాయొద్దకు వచ్చి నిలిచి, తన దేవుడైన యెహోవా నామమునుబట్టి[13] తన చెయ్యి రోగముగా ఉన్న స్థలముమీద ఆడించి కుష్ఠరోగమును మాన్పునని నేననుకొంటిని. దమస్కు నదులైన అబానాయును ఫర్పరును ఇశ్రాయేలు దేశములోని నదులన్నిటికంటె శ్రేష్ఠమైనవి కావా? వాటిలో స్నానము చేసి శుద్ధినొందలేనా అని అనుకొని రౌద్రుడై తిరిగి వెళ్లిపోయెను" (11, 12 వచనాలు).

"దమస్కులోని మంచుతో కప్పబడిన అమాను పర్వత శ్రేణునుండి ప్రవహించే స్వచ్ఛమైన జలనదులు గలగలా పారుతున్నాయి, లేదా హెర్మోను పర్వతంనుండి పారుతుండవచ్చు."[14] యిక పరిశుద్ధత కావాలంటే "యొర్దానులోని 'ఈ బురద' నీల్లు కంటె ఆ నదినీల్లు తగినవిగా ఉన్నాయని ఊహించాడు."[15]

నయమాను ఎక్కడలేని కోపంతో వెళ్ళిపోదాం పదండి అని ఆజ్ఞాపించాడు. గిర్రుమని తన రథాన్ని వెనక్కి తిప్పినాడు, "ఎంతో రౌద్రుడై తిరిగి వెళ్లిపోయెను" (12బి వచనం). ఆ సమూహం అక్కడనుండి వెళ్ళిపోగానే ఎలీషా వారిని ఆపడానికి పరుగెత్తి పోలేదు, అతను నయమానుకు స్వస్థతపడే మార్గాన్ని చూపించాడు గానీ, అతడు వత్తిడి చేయలేదు. యిక ఈ సైనికుడు తాను జీవితాంతము కుష్ఠువానిగా బ్రతకడానికి నిశ్చయించుకున్నాడేమో!

అదృష్టవశాత్తు ఆ పరివారములో కొందరు ఈ విషయాన్ని గురించి కొంత వివేకంగా ఆలోచిస్తున్నారు. ఒక సేవకురాలైన బాలిక ఈ సైన్యాధిపతిని ప్రవక్త దగ్గరికి నడిపించింది; యిప్పుడు మరొక సేవకుడు ప్రవక్తయొక్క సూచనలు పాటించవలసిందిగా అతన్ని బ్రతిమలాడుచున్నాడు, ఈ అనామకులైన కథానాయకులు నయమానుకు బుద్ధి చెప్పినంతపని చేసారు. "అయితే అతని దాసులలో ఒకడు వచ్చి – నాయనా (ప్రేమతో కూడిన గౌరవ పదము), ఆ ప్రవక్త యేదైన నొక గొప్ప కార్యము చేయుమని నియమించినయెడల నీవు చేయకుందువా? అయితే స్నానముచేసి శుద్ధుడవు కమ్మను మాట దానికంటె మేలుకదా అని చెప్పినాడు" (13 వచనం). దానికితోడు వారు తమ నాయకునితో యిలా అన్నారు, "ఒకవేళ ఆ ప్రవక్త గనుక మీరు చేయరానివి చేయమని చెప్పలేదుకదా! ఎంతో ఖర్చుతో కూడిన పని, హానికరమైన పని చేయమని చెప్పలేదు కదా? నీవు ఈ భయంకరమైన రోగమునుండి బైట పడడానికి ఏదైనా, *ఏది చేయడా*నికైనా సిద్ధంగా ఉన్నావు కదా?" బహుశ, నయమాను కొంత అసమ్మతితో అవును అంటూ తల ఊపి ఉండవచ్చు.

ఆ సేవకుడు యిలా అన్నాడు, "ఆ ప్రవక్త యేదైన నొక గొప్ప కార్యము చేయుమని నియమించినయెడల నీవు చేయకుందువా?" (13బి వచనం). "నిన్ను ఎంతో వ్యయముతో కూడిన పనిచేయమని చెప్పడానికి బదులు యిది ఎంతో ఖర్చులేని పని కదా! దీనికి కొంత సమయం మాత్రమే ఖర్చుచేయవలసి ఉంది. నీకు ఎంతో కష్టమైన పని చేయమని చెప్పలేదు కదా, ఎంతో సులువుగా చేయగల సూచనలు నీకు యిచ్చియున్నాడు, ఎంతో ప్రమాదకరమైన ప్రాణహానిగల పనిని చేయమని చెప్పలేదు, ప్రస్తుత ప్రమాదం ఏమిటంటే, బహుశ కొందరు పకపకా నవ్వి హేళన చేయవచ్చు, నిరుత్సాహముతో నీవు ఆగిపోవచ్చు. వాస్తవానికి నీవు

యిక్కడికి రావడానికి ఎంతో సుదూర ప్రయాణం చేసావు. ఈ ప్రవక్త చెప్పిన ఆ యిరువది మైళ్ళు ప్రయాణం చేయలేవా? నీకు కల్గిన నష్టము ఏమి? – నీ గర్వం తప్పా?"

**అంతిమ ఫలితము**

ఆ సేవకుని యొక్క వివేకవంతమైన సలహాలు యిప్పుడు కొంత మేలు చేసాయి. ఉత్తరంగా ప్రయాణం చేసి దమస్కునకు వెళ్ళే బదులు అతడు, అతని బలగం సమరయవైపుకు "దిగివెళ్ళారు" (14ఎ వచనం). చివరకు యొర్దాను లోయకు అనగా వెయ్యి అడుగుల దిగువకు వారు వెళ్ళవలసి వచ్చింది. ఒక వేళ నయమాను ఎంతో ముందుకు ఆ సమ భూమిలో దూసుకు పోయినప్పటికి ఒకటి లేక రెండు రోజులు పట్టేది.

నయమాను, అతని సపరివారము చివరిగా యొర్దానునది తీరానికి చేరుకున్నారు అన్న దృశ్యాన్ని మీ మనస్సుల్లో చిత్రించుకోండి. నయమాను తన సైనిక దుస్తులను ఊడదీసి ఆ బురద నీటిలో దిగి పోవడం మీరు చూస్తున్నారు. ఈ సమయంల్లో ఎంతో అసూయ ద్వేషాలతో అతని ముఖం ఎంత ఎఱ్ఱబారిందో? ఒకవేళ ఈ దృశ్యాన్ని చూస్తున్న ఆ సమూహములో ఒకరిద్దరు పెదవి విరిచిన వ్యాఖ్యాలు చేయకుండ అతనేమి వినరాదు కదా? ఇది అన్ని లెక్కచేయకుండ అతడు తన భుజాల లోతువరకు ఆ నీటిలో ముందుకు వెళ్ళాడు. ఒక్కసారి కళ్ళు మూసుకున్నాడు, ఒక్క సారి మునిగి లేచి మరల ఊపిరి తీసుకోవడం ముఖం మీది నీటిని తుడిచి వేసికోవడం కళ్ళు తుడుచుకొని మరలా మునిగాడు. యిలా రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు సార్లు నీటిలోకి పూర్తిగా మునుగుతూ పైకి లేస్తూ ఉన్నాడు.

చివరిగా, ఏడవ మారు మునిగాడు, అతను బైటకి వచ్చేసరికి, అప్పుడు మహా అద్భుతం జరిగింది సుమా! యిక్కడ వాక్య భాగము యిలా చెప్పుచున్నది, "అతడు పోయి దైవజనుడు చెప్పినట్లు యొర్దాను నదిలో ఏడుమారులు మునుగగా అతని దేహము పసిపిల్ల దేహమువలెనై అతడు శుద్ధదాయెను" (14బి వచనం). యిక్కడ కుష్ఠ వ్యాధి మాత్రమే కాదు, అనేక కష్టసమయాలు యిట్టే పారిపోయినాయి! అతని శరీరము ఏదో ముప్పది నలబై సంవత్సరాల వ్యక్తిలా లేదు, కానీ, "ఒక పసిపిల్లవాని శరీరమువలె ఉంది"!

**నయమాను యొక్క పరివర్తనము (5:15-19ఎ)**

నయమాను శరీరములో ఒక అద్భుతమైన మార్పు జరగడమే కాదు, అతడు చూచుకుంటే అతని మనసులో, హృదయములో ఎక్కడలేని పరివర్తన చూచుకోగల్గుతున్నాడు. ఎవ్వరు చేయలేని పనిని ఈ యెహోవా ప్రవక్త చేయకల్గినాడు. చివరకు ఆరాము దేశములోని "దేవతల" పూజారుల సైతం చేయలేని గొప్ప కార్యాలు చేసాడు. నయమాను ఒక మంచి నిర్ణయమునకు చేరుకున్నాడు: ఎలీషా నిజమైన ప్రవక్త అయ్యియుంటాడు. అతని దేవుడైన యెహోవా నిజమైన దేవుడై ఉంటాడు!

ఈ దృశ్యాన్ని నీ మనసులో చిత్రించుకోడానికి ప్రయత్నించండి. అతడు నదినుండి బైటకి రాగానే అతడు ఎంతో కృతజ్ఞత భావంతో నేలమట్టుకు వంగి నమస్కరించి ఉంటాడు. "ఆహా! నీవెంత గొప్ప దేవుడవు!" అనే మాట అతని హృదయాంతరాలలోనుండి పెల్లుబికి ఉండవచ్చు. నయమాను నేలనుండి లేచి తన దుస్తులు మార్చుకున్నాడు, ఒక్కసారి తన యౌవ్వన శక్తి సామర్థ్యాలతో దిగ్గున రథము ఎక్కి కూర్చున్నాడు. సమరయకు పోదాము పదా

అంటూ, అందరికి ఆజ్ఞలు జారీచేసి ఉంటాడు. “తిరిగి సమరయకు” అన్న మాట ఒక్కసారి మారుమ్రోగగానే ఆ బలగము అంతా కదంత్రొక్కింది. అది విజయోత్సాహ ఊరేగింపు, యిప్పుడది నయమానుది కాదు, నిజ దేవునిది సుమా![16]

## అద్వితీయమైన ఒప్పుకోలు

యొర్దాను దగ్గరనుండి చూచినట్టయితే నయమాను అతని బృందం ఆరాముకు చాలా దగ్గరలోయున్నారు. అతడు అటువెళ్ళడానికి బదులు వెంటనే అతడు దమస్కువైపుకు తిరుగు ముఖం పట్టాడు, ఎందుకంటే తాను స్వస్థతపడ్డానన్న శుభవార్తను మరియు తాను కనుగొన్న కలిగియున్న నూతన విశ్వాసాన్ని గురించి తెలియజేయడానికి. “అప్పుడతడు తన పరివారముతోకూడ దైవజనునిదగ్గరకు తిరిగివచ్చి అతని ముందర నిలిచెను” (15ఎ వచనం).

ఈసారి ఎలీషా తానే బయటకు వచ్చి అతన్ని కలుసుకున్నాడు, నయమాను వచ్చి “అతనిముందు నిలుచున్నాడు” (15బి వచనం). ఈ సేనాని స్వరం ఎక్కడాలేని ఉత్సాహ ప్రోత్సాహాలతో నిండియున్నది, అప్పుడిలా అన్నాడు, “చిత్తగించుము; ఇశ్రాయేలులోనున్న దేవుడు తప్ప లోకమంతటియందును మరియొక దేవుడు లేడని నేను ఎరుగుదును” (15సి వచనం). అతని ఒప్పుకోలు మహాద్భుతంగా ఉంది. అతడు యెహోవా ఏదో ఈ ఇశ్రాయేలీయులుకు *మాత్రమే* దేవుడు కాదు, ఆయన “భూమియంతటికి” దేవుడు అని ఒప్పుకున్నాడు. ఆ రోజుల్లో విజ్ఞానం వికసించకపోయిన తరములో కూడ అతడు విశ్వ సందర్శనస్థాయిలో ప్రభువు స్వభావాన్ని కనుకొన్నాడు! అతని మాటల్లో “ఎవరైనా, ఏ ఇశ్రాయేలీయులైనా, బయలును మరియు [యెహోవాయు] ఇద్దరు దేవుళ్ళే అని సందిగ్ధంగా అభిప్రాయపడుతుంటే వారిని సిగ్గుపర్చాలి, లేదా [యెహోవా] ఒక్కడే దేవుడని అభిప్రాయపడేవారిని ప్రోత్సాహపర్చాలి” అన్నట్టున్నది.[17]

ఎలీషాకు తన కృతజ్ఞత తెల్పుకోడానికి నయమాను బంగారు వెండి విలువకల్గిన వస్తువులు యివ్వడానికి ప్రయత్నించాడు, “ఇప్పుడు నీవు నీ దాసుడనైన నాయొద్ద బహుమానము తీసుకొనవలసినదని అతనితో చెప్పెను” (15డి వచనం). అయితే ప్రవక్త వాటిని తీసుకోడానికి నిరాకరించాడు, “–ఎవని సన్నిధిని నేను నిలువబడియున్నానో, ఇశ్రాయేలు దేవుడైన ఆ యెహోవా జీవముతోడు నేనేమియు తీసికొనను అని చెప్పెను” (16ఎ వచనం). ఈ సైనికుడు మరీమరీ బ్రతిమలాడాడు. కానీ, ఎలీషా దానికి అంగీకరించలేదు (16బి వచనం).

ఎలీషా, కొన్ని షరతులమీద ఆ బహుమతులను అంగీకరించడానికి గాని, యిష్టపడలేదు (4:8–11, 42 వచనం చూడు), కానీ అతను నయమాను దగ్గరనుండి ఏ చిన్న బహుమతినైనా స్వీకరించడం తప్పు అని భావించాడు, యిక్కడ తాను కూడ ఒక జీతము కోసం పనిచేసే ఆరాము దేశపు అబద్ధ ప్రవక్త కాదని నయమాను గ్రహించాలని అతని ఉద్దేశం. తరువాత అతన్ని స్వస్థపరచింది తాను కాదు, కేవలం దేవుడే అన్న విషయాల్ని స్పష్టపరచడానికి.

## అసాధరణమైన కోరికలు

ఈ కథలోని ఈ భాగం నయమాను యొక్క కోరికలతో ముగింపు అవుతుంది. మొదటిగా అతడు ఎలీషాను యిలా అడిగాడు, “–యెహోవాకు తప్ప దహనబలినైనను మరియే బలినైనను

యితరమైన దేవతలకు నేనికను అర్పింపను; రెండు కంచరగాడిదలు మోయుపాటి మన్ను నీ దాసుడనైన నాకు ఇప్పించకూడదా?" (17 వచనం). ఒకవేళ నయమాను ఒక బలిపీఠం కట్టటానికి మట్టి కావాలి అని అడిగి ఉంటాడు (నిర్గమకాండము 20:24తో పోల్చి చూడు). లేదా, యెహోవాకు బలులు అర్పించడానికి బలిపీఠం నిర్మించడానికి స్థలం కొరకు అడ ిగివుంటాడు. ఈ అసాధారణమైన కోరిక కోరడంలో ఆ సైనికుని ఉద్దేశం యెహోవా ఒక ప్రాంతీయ దేవుడని అందుకు ఇశ్రాయేలులోని భూభాగంనుండి మట్టి సేకరించి బలిపీఠం కట్టి అదే చోట ఆయనకు బలులు అర్పించాలని ఉద్దేశించి ఉంటాడు. కానీ యెహోవా, సర్వసృష్టికి దేవుడన్న సంగతి అతడు ఒప్పుకోకుండా ఈ విషయం అడ్డంవస్తుంది (15 వచనం). చివరకు నయమాను ఇశ్రాయేలులో మట్టికి కూడా "ప్రాధాన్యత" ఉంది. అది ఎందుచేతనంటే నిజమైన దేవునికి సన్నిహితంగా ఉన్నది కాబట్టి (నిర్గమకాండము 3:5తో పోల్చి చూడు). మరియు ఆ మట్టిని యింటికి తీసికొనిపోవాలని ఉద్దేశించి ఉంటాడు. ఈ రోజుల్లో కూడ కొందరు పరిశుద్ధ ఇశ్రాయేలు దేశాన్ని "హోలిల్యాండ్" సందర్శించడానికి వెళ్ళినప్పుడు అక్కడనుండి కొన్ని జ్ఞాపికలు తీసికొనివస్తారు కదా! అదే విధంగా దీన్ని దానితో పోల్చవచ్చు.

నయమానుకి యింకో విషయం కూడ మనసులో ఉంది. అది అతన్ని ఎంతో బాధపరస్తుంది, అతడు ఎలీషావద్దకు తిరిగి వస్తున్నప్పుడు అతని గత విశ్వాసానికి ప్రస్తుతం ఉన్న నూతన విశ్వాసానికి మధ్య పోరాటం కొనసాగుతున్నట్లు గ్రహించవచ్చు. యిది అతను చేస్తున్న ఉద్యోగం మీద దెబ్బతీయవచ్చు. పూర్వకాలం ప్రభుత్వ పనికి ఆ దేశములోని "దేవుళ్ళకు," "దేవతలకు," మధ్య అన్యోన్య సంబంధాలు కొనసాగుతుండేవి. అతడు తన ఉద్యోగ నిర్వహణలో తన విధులు నెరవేర్చుచుండగా తరచుగా అన్య దేవాలయాలకు తన రాజుతో కూడ వెళ్ళే సందర్భాలు ఉంటాయికదా? దీన్నిబట్టి యెహోవా అతన్ని నిందించడా? అందుచేత అతడు ఎలీషాతో యిలా అన్నాడు, "నా యజమానుడు మ్రొక్కుటకు రిమ్మోను గుడిలో చొచ్చి నా చేతిమీద[18] ఆనుకొనునప్పుడు, నేను రిమ్మోను గుడిలో నమస్కారము చేసిన యెడల, రిమ్మోను గుడిలో నేను నమస్కారముచేసిన సంగతిని గూర్చి యెహోవా నీ దాసుడైన నన్ను క్షమించునుగాకని నయమాను చెప్పెను" (18 వచనం). రిమ్మోను అను దేవత కూడ బయలుతో సమానమని ఆరామీయుల నమ్మిక – ఆరాములో ప్రధముడని భావిస్తారు.

తాను కొనుగొన్న నూతన విశ్వాసానికి అనుగుణంగా తన జీవితాన్ని మలచుకోవాలనుకున్న ఉద్దేశాన్నిబట్టి అతన్ని నేనెంతో అభినందించాలి. అంతేకాదు అతడు ఎలాంటి గట్టి సమస్యలనైనా యిట్టే ఎదుర్కోడానికి సంసిద్ధుడైయున్నాడని. ఈ రోజుల్లో ఎంతోమంది ప్రభువు వద్దకు వచ్చిన తర్వాత ఎలాంటి జీవితం జీవించాలో అన్న అవగాహన లేకుండ ఉన్నారు (రోమీయులకు 6:3, 4). ఈ జీవితం వారి గత జీవితంతో ఎలాంటి విభేదాన్ని సృష్టిస్తున్నదో చూడగలం.

ఏది ఏమైనా, 18వ వచనంలో నయమాను మాటలనుబట్టి ఒక్కసారి యిలా అరవాలనుకుంటున్నాను, "నీవు ప్రతిఘటిస్తున్న విషయాల్లో ఎంత అపాయం దాగి ఉందో నీవు ముందుగా గ్రహించావా? నీవు ఒక వేళ రిమ్మోను దేవుడు కాదని నమ్మక పోయినప్పటికి అతనికి బలులు అర్పించకపోయినప్పటికి అతని ఆరాధిస్తున్నాను అన్నట్లే కనిపిస్తున్నాయి [చూడు 15 వచనం]. నీకు యితరుల మీద ఉన్న ప్రభావాన్ని కొట్టివేసుకోవచ్చు, తరువాత

రిమ్మోనును ఆరాధించడం రానురాను నిన్ను విగ్రహారాధనలోనికి ముంచివేస్తుంది, మీరు విగ్రహారాధనకు సంబంధించిన ప్రతి విధమైన దానికి దూరంగా పోవాలని మిమ్ములను నా హృదయ పూర్వకంగా వేడుకొనుచున్నాను!"

అయినప్పటికి ఆవిధంగా నేను స్పందిస్తాను. అప్పుడు ఎలీషా అంటాడు, "నెమ్మదిగలిగి పొమ్మని" అంటాడు (19ఎ వచనం). ఒకవేళ ఎలీషా, రిమ్మోను ఆలయానికి వెళ్ళమని నయమానుకు అనుమతించాడేమోనని కొందరనుకుంటారు. దీన్ని ఆసరాగా తీసికొని కొందరు పాపముతో ఏకీభవించడం అన్నట్టు తలంచుతారు. ఎలీషా చెప్పిన మాటలు అటు అంగీకరించినట్టుగా కానీ, అంగీకరించకపోయినట్టుగా అర్థంకావడం లేదు.[19] యిది హెబ్రీ విధానమైన వీడ్కోలు.[20]

యిక్కడ ఎలీషా నయమానును రిమ్మోను అను ఆలయములోనికి వెళ్ళవద్దని గట్టిగా హెచ్చరిక ఎందుకు చేయలేదు అన్న ప్రశ్న అలాగే మిగిలిపోతుంది. ఈ నిశ్శబ్దం విషయమైగల కొన్ని వాస్తవమైన కారణాలను క్రింద గమనించండి:

- ఎలీషా, నయమానులో జరిగిన యింత గొప్ప ఆత్మీయ అభివృద్ధిని చూచి ఆశ్చర్యపడినాడు, అది ప్రభువుకే గొప్ప విజయమని సంతోషించాడు!
- నయమాను ఈ నూతన విశ్వాసానికి చాల క్రొత్తవాడని ఎలీషా గ్రహించాడు. అలాంటప్పుడు అతడు మోయలేని భారమైన నిబంధనావళిని అతనిపై వేయకూడదని తలంచాడు. ఒక లేత కొమ్మను ఎంత సున్నితంగా చూసుకోవాలి గదా! పెంచాలిగదా!
- నయమాను యిప్పటికే తన చర్యల్లో అంతరంగ పోరాటాన్ని ఎదుర్కొంటున్నాడు కాబట్టి, అతడు క్రమ క్రమంగా ఎదుగుచూ ఒక రోజుకు సరైన నిర్ణయానికి రాగలడని ఎలీషాకు పూర్తి నమ్మకంవుంది.

పైనచెప్పబడిన నియమ నిబంధనలు, ఆయా పాత్రధారులు, ఎలీషా పరిస్థితులన్నింటిని తనకై తాను ఎలా వ్యవహరించాడో గమనింపదగును. మనము కూడ ఒక వ్యక్తికి బాప్తిస్మమివ్వకముందు ఈ నియమ నిబంధనలనన్నింటిని వారికి చెప్పలేము. కొద్ది బోధ *ఎక్కువ* బోధ ఆ బోధ అంతా ఎంతైతేనేం అంతటిని బాప్తిస్మానిక*నంతరం* బోధించబడాలి (మత్తయి 28:19, 20).

### ముగింపు (5:19బి)

"నెమ్మది కలిగి వెళ్ళుము" అని చెప్పిన తర్వాత నయమాను ఆరాముకు "తిరిగివెళ్ళాడు" (2 రాజులు 5:19బి). మనము ఈ పాఠం ముగించేలోపు అతడు దమస్కుకు తిరిగి రావడం గురించి మనం ఆలోచించవలసియున్నది. ఒక చిన్న యూదా బాలిక యితన్ని సమరయలోని ప్రవక్తవద్దకు నడిపించినది మొదలుగా జరిగిన ఎన్ని సంఘటనలకు పరిస్థితులు దారితీశాయో మనం కొంతలోతుగా అవలోకించాలని కోరుతున్నాను. ముఖ్యంగా ఆ పాప మనోభావాలను ఊహించుకుందాం:

ఆమె తానిచ్చిన చిన్న సలహాకు యింత రాద్ధాంతం కలుగుచున్నందున ఎంతో ఆశ్చర్యపడింది, నయమాను అతని పరివారం ఆ పట్టణాన్ని వదిలివెళ్ళడానికి పరిస్థితులు అనుకూలంగ లేదు. అతని ముఖమంతా జబ్బుతో ఉంది, అయినప్పటికి వెళ్ళడానికి నిశ్చయించాడు. రోజులు దొర్లుతున్న కొలది ఆమె కొంత ఆందోళనకు గురైయింది కాని అతని కోసం ఆమె విజ్ఞాపన ప్రార్థనలు చేయడం మానలేదు. ఉన్నట్టుండి ఒక రోజు కమాండర్ నయమానుగారు వచ్చారండోయ్ అన్న కేకవిన్నది. బైటకు సంతోషంతో పరుగెత్తి వెళ్ళింది. మొట్టమొదటిగా తన యజమానుని గుర్తు పట్టలేక పోయింది. యింకా సూటిగా చూచింది. అమ్మో నయమానుగారే. అతని దేహం పసిపిల్లల దేహంవలె శుద్ధి అయింది. కళ్ళు నిర్మలంగా ఉన్నాయి. ముఖంలో ఎక్కడలేని చిరునవ్వు. అతను ఆ యింటి ప్రాంగణంలోకి రాగానే రథం దిగి ఆ బాలిక వద్దకు వచ్చి వంగి, "అమ్మా నీకు నా హృదయ పూర్వక వందనాలు." ఆ సాయంత్రం ప్రార్థనా కూడికకు తన గృహంలోకి రావలసిందిగా ఆహ్వానించి యెహోవాకు ప్రార్థించడం ప్రారంభించాడు. అంతమందిలో ఆమె కూర్చునివున్నప్పటికి తన కృతజ్ఞతా ప్రార్థనలు తాను పైనున్న దేవునికి సమర్పించింది. యిక ఈ దైవభక్తిగల కుటుంబంలో తాను ఒక వ్యక్తిగావుంటూ జీవితం ధన్యం చేసుకుంది![21]

దేవుడు ఒక అన్యుని జీవితంలో విశ్వాసాన్ని కల్గించడానికి పని చేసాడు. ఒకవేళ నీవు గనుక ప్రభువుని విశ్వసించనట్లయితే, ఆయనకు విధేయుడవు కానట్లయితే దానికి వెనుక ఉన్న ఉద్దేశము, తనవైపుకు నిన్ను ఆకర్షించుకోడానికి ప్రయత్నిస్తూ పనిచేస్తున్నాడన్న మాట. ఒకవేళ ఈ పాఠము ద్వారా ఆయన నీ హృదయములో పనిచేసి ఆయన నీకు కావాలి అన్న సత్యాన్ని నీకు బోధిస్తున్నాడన్న మాట. నీకు ప్రత్యేకంగా శరీరములో కుష్ఠు వ్యాధి ఉండకపోవచ్చు, కానీ, నీకు అంతకంటే భయంకరమైన "పాపము" అనే కేన్సర్ ఉందని గ్రహించుకో (రోమీయులకు 3:23). అది నీ శరీర సంబంధమైన రుగ్మతలన్నింటికంటె భయంకరమైనది (6:23) – నయమాను తన గర్వాన్నంతా ప్రక్కకు పెట్టి దేవుడు తనకు ఆజ్ఞాపించినదేదో అది చేశాడు. మీరుకూడ అదేవిధంగా చేయాలని మిమ్మల్ని అర్థిస్తున్నాను (మార్కు 16:16; అపొస్తలుల కార్యములు 2:38)!

---

సూచనలు

[1]ఈ పాఠములోను ముఖ్యమైన శీర్షికలను James E. Smith, *The Books of History,* Old Testament Survey Series (Joplin, Mo.: College Press Publishing Co., 1995), 563, 565 తియ్యబడెను. [2]Henry Blunt, *Lectures on the History of Elisha* (Philadelphia: Herman Hooker, 1839), 83; Adam Clarke, *The Holy Bible wih a Commentary and Critical Notes,* vol. 2, *Joshua - Esther* (New York: Abingdon-Cokesbury Press, n.d.), 495. [3]ఈ విధంగా అనడంవల్ల కొంత వాగ్వాదం జరగవచ్చు. యూదా ప్రజలకు యివ్వబడిన మోషే ధర్మశాస్త్రం ప్రకారం కుష్ఠవాళ్ళను సమాజానికి దూరంగా నెట్టివేయాలి కాని నయమానుకు ఆ విధంగా జరగలేదు, ఎందుచేతనంటే అరాము దేశంలో ఆరోగ్యానికి సంబంధించిన సూచనలు చట్టాలు లేవు కాబట్టి. [4]Merrill F. Unger, *The New Unger's Bible Dictionary,* ed. R. K. Harrison (Chicago: Moody Press, 1988), 357. [5]J. J. Reeve, "Elisha," *The International Standard Bible Encyclopedia*, ed. James Orr (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1939), 2:935. [6]Clyde M. Miller, *First and Second Kings,* The Living Word Commentary series, vol. 7 (Abilene, Tex.: A.C.U. Press, 1991), 332. [7]C. F. Keil and F. Delitzsch, "1 and 2 Kings," *Commentrary on the Old Testament,* vol. 3, *1 and 2 Kings, 1 and 2 Chronicles, Ezra, Nehemiah, Esther* (Peabody, Mass.: Hendrickson Publishers, 1989), 317. [8]ఎంతోమంది అమెరికా వాళ్ళకు యూదులకు అరబ్బులకు మధ్య జరుగుతున్న సరిహద్దుల గొడవలు గురించి బాగా తెలుసు. మీ శ్రోతలకు పరిచయమైన

ఉదాహరణలతో, ఋజువులతో మీరు బోధించండి. [9]నా దగ్గరున్న NIV ప్రచురణ ప్రకారం ఫుట్‌నోట్‌నుబట్టి చెబుతున్నాను. CJB ప్రకారం 660 పౌండ్ల వెండి అని చెబుతుంది. [10]Smith, 563. మీ ప్రాంతాంలో రకరకాల లోహాలతో పరిచయమున్నవారిని ఆ లోహాలకు గల విలువ ప్రస్తుతమున్న మార్కెట్ రేటులాంటి విషయాలను అడిగి తెలుసుకోండి.

[11]యుద్ధ విరామ సమయానికి సంబంధించిన జెండా చిహ్నం గురించి అమెరికా వారికి బాగా తెలుసు. బహుశ మీరున్న ప్రాంతాల్లో కూడ యిలాంటి చిహ్నాలే వాడబడడం మీరు చూసియుంటారు. [12]James A. Montgomery, "Kings," *International Critical Commentary* (Edinburgh: T. & T. Clark, 1951), 375; quoted in James Burton Coffman and Thelma B. Coffman, *Commentary on Second Kings*, James Burton Coffman Commentaries, The Historical Books, vol. 6 (Abilene, Tex.: A.C.U. Press, 1992), 68. [13]నయమాను దేవుని పవిత్రమైన నామమును ఉపయోగించాడు (NASB "ప్రభువు" అని తర్జుమా చేసింది). అతనికి ఇశ్రాయేలీయుల దేవుని గూర్చి కొంతవరకు తెలిసియుంది. అతడు యౌవన భానిస పిల్ల దగ్గరనుండి నేర్చుకొనియుండచ్చు. [14]Donald J. Wiseman, *1 and 2 Kings: An Introduction and Commentar*y, Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1993), 207. [15]E. K. Vogel, "Jordan," in *The International Standard Bible Encyclopedia,* rev., ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1982), 2:1122. [16]Much of this phrasing was taken from F. W. Krummacher, *Elisha, a Prophet for Our Times* (Grand Rapids, Mich.: Kregel Publications, 1993), 152-53. [17]J. Robert Vannoy, notes on 2 Kings, *The NIV Study Bible*, ed. Kenneth Barker (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1985), 532. [18]తూర్పు దేశపు రాజులు బహిరంగంగా నడుచునప్పుడు తన సేవకుని చేతిలో చేయివేసి నడవడం అలవాటు. "చేతిపై ఆనుకోవడం" అనేది "పూర్తిగా ఆధారపడడం" అని అర్థమిస్తుంది. ఒకవేళ రాజు "ఆనుకున్నాడు" అంటే అతడు తాను నమ్ముకున్న సలహాదారి అని చెప్పాల్సివుంది (2 రాజులు 7:2తో పోల్చి చూడు). [19]Keil and Delitzsch, 321. [20]Miller, 336.

[21]ఈ వర్ణన Elaine J. Fletcher, *Elisha, the Miracle Prophet* (Washington, DC: Review and Herald Publishing Association, 1960), 48; and Theodora Wilson, *Virtue's Bible Stories* (London: Virtue & Co., n.d.), 300 నుండి.